# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



బుధవారం 24
జులై 2024 , పేజీలు 08


కేంద్రీయ విద్యాలయంలో

# మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలి

## ◈ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,జులై23, సూర్య మేజర్ న్యూస్ :**

కేంద్రీయ విద్యాలయంలో వార్షిక పరీక్షలలో మెరుగైన ఫలితాల సాధన దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో కేంద్రీయ విద్యాలయం నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయంలో వార్షిక ఫలితాలలో మెరుగైన ఫలితాల సాధన కొరకు కృషి చేయాలని అన్నారు. విద్యార్థుల దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా 5 కేటగిరీలలో జరుగుతుందని, నిబంధనల మేరకు లాటరీ ద్వారా విద్యార్థుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. జాతీయ స్థాయి క్రీడా పోటీలలో ఖో-ఖో, బాక్సింగ్లలో ఈ పాఠశాల నుండి ఇద్దరు బాలికలు పాల్గొని తమ ప్రతిభ కనబరిచారని, ఇదే స్ఫూర్తితో మరింత మంది క్రీడా రంగంలో రాణించే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు.



విద్యాలయంలో ప్రేరణ ఉత్సవ్, పుస్తకోపహార్, పర్యావరణ దినోత్సవం, అంతర్జాతీయ యోగా దినోత్సవం తదితర అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి నెల 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి, విద్యార్థుల ప్రగతితో పాటు సంబంధిత అంశాలపై మాట్లాడాలని తెలిపారు. నూతనంగా విధులలో చేరిన ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని కేంద్రీయ విద్యాలయంలో 370 మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారని, వారు విద్యలో రాణించే విధంగా ఉపాధ్యాయులు కార్యచరణ ప్రకారంగా అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి. దుర్గాప్రసాద్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చక్రపాణి, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా.అనిత, టి.జి.టి.పి.& హెచ్.ఈ. కృష్ణారావు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా

# రుణాలను మంజూరు చేయాలి

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జూలై 23, సూర్య మేజర్ న్యూస్

ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా రుణాలను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బ్యాంకు అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వార్షిక రుణ ప్రణాళిక 2024 -25 సంవత్సరానికి సంబంధించిన




పుస్తకాన్ని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, బ్యాంక్ అధికారులతో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలకు బ్యాంకు సేవలను అందించాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, స్వయం సంఘాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సకాలంలో రుణాలను మంజూరు చేయాలన్నారు. రైతులకు వ్యవసాయ పంట రుణాలను రినివల్ చేసి తిరిగి వందశాతం రుణాలను అందించాలని ఆదేశించారు. 2024-25 సంవత్సరంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు, పి ఎం ఈ జి పి,పిఎం విశ్వకర్మ యోజన పథకాల ద్వారా చేతివృత్తుల వారికి రుణాలు, ఇన్సూరెన్స్, వ్యవసాయ పంటరుణాలు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, తదితర లబ్ధిదారులకు సకాలంలో రుణాలను మంజూరు చేసి చేయాలని తద్వారా జిల్లా అభివృద్ధికి బ్యాంకర్లు సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం శాఖల వారీగా లక్ష్యం, ఇప్పటివరకు మంజూరు చేసిన రుణాలు తదితర అంశాలపై బ్యాంకులవారీగా చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాంగోపాల్, వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్,వివిధశాఖలఅధికారులు,బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా

# రుణమాఫీ అమలు చేయాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిది 23 జూలై సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ పథకంలో అర్హత గల రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణమాఫీ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకును సందర్శించి రుణమాఫీ పథకం నిర్వహణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రారంభించిన రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో భాగంగా 1 లక్ష రూపాయల లోపు రుణం రైతుల ఖాతాలలో నిధుల జమపై దృష్టి సారించాలని, రైతులకు ఎలాంటి షరతులు విధించకుండా నిబంధనల మేరకు జమ అయిన రుణ మొత్తాన్ని రైతులకు చెల్లించాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణమాఫీ పథకం జిల్లాలో అర్హత గల ప్రతి రైతుకు వర్తించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకుడిస్ట్రిక్ట్ అధికారి వి జోషి ఆసిఫాబాద్ తాసిల్దార్ దేశబాండే బ్యాంకు మేనేజర్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



భారీ వర్షాల దృష్ట్యా

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లా కలెక్టర్ రాజార్షి షా



**ఆదిలాబాద్ టౌన్,రు.సూర్య మేజర్ న్యూస్**

భారీ వర్షాల దృశ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు.ఏ సమయంలో అయినా ఎలాంటి ప్రమాదం తలెత్తిన క్షణంలో అక్కడికి చేరుకునే విధంగా జిల్లా అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అన్నారు. విపత్కర సమయాల్లో సహాయం కోసం ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించడానికి కలెక్టరేట్లో 24/7 టోల్ ఫ్రీ నెంబర్ కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 4251939 కలెక్టర్ సిబ్బందికి విధులు కేటాయింపజేశారు. రాష్ట్రవ్యాప్తంగా గత ఐదు రోజుల నుండి కురుస్తున్న వర్షాల దృశ జిల్లా ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి సమస్య తలెత్తిన వెంటనే కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ కి సమాచారం ఇవ్వాలని జిల్లా పాలనాధికారి ప్రజలకు సూచించారు.

జిల్లాలో ప్రజల ఆరోగ్య రక్షణ కొరకు ప్రత్యేక

# చర్యలు...జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



6లో

సూర్య

బుధవారం 24 జులై 2024

## ఆశ్రమ పాఠశాలను సందర్శించిన రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యురాలు

**జన్నారం, జూలై 23,సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం కవ్వాల్ గ్రామంలోని గిరిజన బాలికల



ఆశ్రమ ఉన్నత పాఠశాలను మంగళవారం రోజున రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరి బాయి ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల లోని 9 మరియు పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారికి అందిస్తున్న వసతి సౌకర్యాలు, విద్య బోధన గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంట గది, వంట సరుకులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం



అందించాలని, అంటువ్యాధులు వ్యాపించకుండ పరిశుభ్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కాగ పాఠశాలలో ఇటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని ఆమె అన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ శైలజ, ఉపాధ్యాయ బృందం, హాస్టల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బోథ్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులతో పమావేశం అయిన ఏలేటి అశ్విన్ రెడ్డి

**బోథ్,జులై23,సూర్య మేజర్ న్యూస్**

ఏలేటి అశ్విన్ రెడ్డి మంగళవారం బోథ్ మండల పర్యటనలో భాగంగా కాంగ్రెస్ నాయకులతో కలిసి స్థానిక ఎన్నికల పై



చర్చించారు. అనంతరం అదిలాబాద్ జిల్లా సీనియర్ నాయకులతొ రైతు రుణమాఫీ గూర్చి చేర్చించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి,నల్ల శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కుర్మే మహేందర్, సీనియర్ నాయకులు మెరుగు బోజన్న, బారే నాగేందర్,చందు ,కిరణ్,శేకర్ మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ అబ్దుల్ హసీబ్ ,బోథ్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అంజయ్యా,బోథ్ బ్రదర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## వికలాంగురాలు ముత్తమ్మకు సహాయం

**లోకేశ్వరం,జూలై 23,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలం ధర్మోర గ్రామానికి చెందిన పుట్టుకతోటి రెండు కాళ్లు లేని నిరుపేద వికలాంగురాలు దుబ్బా ముత్తమ్మకు మంగళవారం దాతలు నిజామాబాద్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ముత్యం రెడ్డి,ఆర్మూర్ పట్టణవాసి ఫర్జానా బేగం,నిర్మల్ కు చెందిన కూన సుకుమార్,హాద్గామ్ గ్రామవాసి పి.రాములు సహాయంతో మూడు నెలలకు సరిపోయే 60 కిలోల బియ్యం,పప్పులు, నూనెలు, గోధుమపిండి, సబ్బులు, పేస్టులు, శానిటైజర్, చక్కెర, ఛాయా పత్తి, వంటకు సరిపోయే వస్తువులను మా అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ యం.ఆంజనేయులు అందివ్వడం జరిగింది.



## నాయిబ్రాహ్మణ సంఘం నాయకుడు గర్షకుర్తి చంద్రయ్య మరణం బాధాకరం ... ఆత్రం సుగుణక్క

**సిరికొండ, జులై 23 ,సూర్య మేజర్ న్యూస్**

ఉట్నూరు మండల నాయిబ్రాహ్మణ సంఘం నాయకుడు గర్షకుర్తి చంద్రయ్య అకస్మాత్తుగా కిందపడి హైదరాబాద్‌లో చికిత్స



పొందుతూ సోమవారం మృతి చెందాడు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణక్క సిరికొండ మండల కేంద్రంలోని వారి నివాసానికి చేరుకుని ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.అంతక కుటుంబ సభ్యులను పరామర్శించి, చంద్రయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కులవృత్తి చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న చంద్రయ్య మరణం బాధాకరమని, మంచి మనసుతో అందరిని పలకరిస్తూ,నాయిబ్రాహ్మనుల సమస్యల పరిష్కారం కోసం పాటుపడిన చంద్రయ్య మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని సుగుణక్క అన్నారు. నివాళులర్పించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కంచం లక్ష్మన్, మైనారిటీ చైర్మన్ ఎండీ. రంజాన్,షేక్ ఇమామ్,బొడ్డు దత్తు,పవర్ ప్రవీణ్, కత్తెర్ల రాజేశ్వర్, జగన్, రషీద్, యాదవ్ రావు, జంగు, సోయం విక్రమ్,తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో ట్రేడ్ ఎక్స్ పో పోస్టర్ల ఆవిష్కరణ



**జన్నారం, జూలై 23 ,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా ఫోటో& వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఫోటో & వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం మరియు ఫోటోటెక్ సంయుక్తంగా ఈ నెల 26, 27, 28 న నిర్వహిస్తున్న మన ఫోటోగ్రాఫర్ల పండగ ఫోటో ట్రేడ్ ఎక్స్ పో పోస్టర్లనును మంగళవారం జన్నారం మండల్ అసోసియేషన్ అద్వర్యంలో బాలాజీ స్టూడియో వద్ద ఆవిష్కరించారు. ఈ ఫోటో ఎక్స్పో కార్యక్రమాన్ని ఫోటో అండ్ వీడియోగ్రాఫర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గని రవీందర్,కోశాధికారి శ్రీపతి రవి, మంచిర్యాల టౌన్ అధ్యక్షులు రాజబాబు, మంచిర్యాల్ ఇన్చార్జి నూనె సురేష్,మండల అధ్యక్షులు పోతు వేణు,కోశాధికారి తోట చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు పవన్ మరియు సంఘం సభ్యులు కస్తూరి సాయి, స్వామి,మారుతి, మహేష్,ప్రశాంత్,సాయి,సాయితేజ, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ని కలిసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బృందం

**నేరేడుగొండ, జులై 23,సూర్య మేజర్ న్యూస్**

ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అసెంబ్లీ సమావేశాల అనంతరం టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును మర్యాదపూర్వకంగా కలిశారు.నియోజకవర్గంలోని పలు సమస్యలను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు.ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వెంబడి మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్,డాక్టర్ జహీర్,ఏలేటి రవీందర్ రెడ్డి నాయకులు రాహుల్ ముండే , సురేందర్ తదితరులు ఉన్నారు.



రాయల చంద్రశేఖర్

## ఆశయాల సాధనకు కృషి చేయాలి

### - సీపీఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంతా జిల్లా సెక్రెటరీ జాడి దేవరాజు పిలుపు



**బెల్లంపల్లి, జూలై 23, సూర్య మేజర్ న్యూస్:**

సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాయల చంద్రశేఖర్ ఆశయాల సాధనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా సెక్రెటరీ జాడీ దేవరాజ్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఏఎంసి నెంబర్ 2 క్రీడ మైదానం ఆవరణలో నిర్వహించిన రాయల చంద్రశేఖర్ సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. 50 సంవత్సరాల పాటు ఖమ్మం,గుంటూరు ,హైదరాబాద్ వరంగల్, పశ్చిమగోదావరి ఇళ్లల్లో రహస్య జీవితం గడుపుతూ ప్రజల కోసం రైతాంగం కోసం పోరాడారని తెలిపారు. అనేక ఎన్కౌంటర్ ల నుంచి తప్పించుకొని ప్రజల కోసం తన జీవితాన్ని అర్పించారని తెలిపారు. ఈనెల 16వ తేదీన ఖమ్మంలో రైలు ఢీకొన్న సంఘటనలో చంద్రశేఖర్ ముచ్చెందినట్లు తెలిపారు. పార్టీ ఇచ్చిన సంతాప దినాల్లో భాగంగా బెల్లంపల్లి పట్టణంలో ఆయనకు నివాళులర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు టి రమాదేవి, చింతపూరు బాబురావు, లక్ష్మికాంతం, మొండెక్క, పార్వతి, సుశీల, స్వరూప, చంద్రకళ, రాజేందర్, సురేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవుల మనోభావాలు దెబ్బతినే విధంగా

## వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### - క్రిస్టియన్ మైనార్టీస్ వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్జాన్ కు వినతి

**బెల్లంపల్లి, జూలై 23, సూర్య మేజర్ న్యూస్:**

గత కొద్ది రోజులుగా రాష్ట్రంలో క్రైస్తవుల మనోభావాలు దెబ్బతినే విధంగా మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా యూట్యూబ్ చానల్స్, ఫేస్ బుక్‌లలో,సామాజిక మాధ్యమాల్లో చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని. నియంత్రించాలని కోరుతూ మంగళవారం రోజున ఉత్తర తెలంగాణ పాస్టర్స్అసోయేషన్ నాయకులు క్రిస్టియన్ మైనార్టీ వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ ను హైదారాబాద్ లో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సామ్యూల్, సెక్రటరీ మాథ్యూస్ జార్జ్ లు మాట్లాడుతూ ఒకరి మతం మీద మరొకరు మత ఉన్మాదాన్ని ప్రేరేపించే విధంగా ప్రచారాలు చేస్తూ క్రైస్తవ సమాజాన్ని కించపరుస్తున్నారని వారు చైర్మన్ కు వివరించారు. క్రైస్తవ మతవిశ్వాసాలను కాపాడుటకు ప్రభుత్వం శివశక్తి ఛానల్, ధర్మరక్షణ సంస్థలపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.బిబైబిల్ ను విమర్శిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని క్రైస్తవుల మనోభావాలు కాపాడాలని క్రైస్తవులకు రక్షణ కల్పించాలని వారు కోరారు. ఇందుకు స్పందించిన దీపక్ జాన్ తగు విచారణ జరిపించి సంబంధిత సంస్థలపై, వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు వివరించారు. అంతేకాకుండా క్రిస్టియన్ మైనార్టీలపై జరుగుతున్న దాడులను నియంత్రించేందుకు హైకోర్టు న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని, ఈ సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు స్పష్టం చేశారు.



### విద్యలో రాణించినపుడే భవిష్యత్ ఉజ్వలమవుతుంది- సీఐ కే శశిధర్ రెడ్డి

**మందమర్రి టౌన్, జులై 23, సూర్య మేజర్ న్యూస్.**

ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినపుడే భవిష్యత్ ఉజ్వలమవుతుందని, విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి మంచి స్థాయికి చేరుకోవాలని సీఐ కే శశిధర్ రెడ్డి, ఎస్సై రాజశేఖర్, ఎంపీడీఓ నూటెంకి రాజేశ్వర్ లు అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు, గణిత శాస్త్రజ్ఞుడు, లోకమాన్య బాల గంగాధర్ తిలక్, భారతీయ విప్లవకారులలో అత్యంత ప్రసిద్ధి గాంచిన విప్లవకారుడు చంద్రశేఖర్ ఆజాద్ ల జయంతిని పురస్కరించుకుని మంగళవారం శ్రీవచ సేవాసంస్థ ఆధ్వర్యంలో మందమర్రి



పట్టణంలోని అంగడిబజార్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు అవసరమయిన పెన్నులు, పెన్సిల్స్, వాటర్ బాటిల్స్, నోట్ బుక్స్, కంపాక్స్ బాక్సులను స్థానిక సర్కిల్ సిఐ, యెస్సై, ఎంపిడిఓ ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సీఐ మాట్లాడుతూ దాతలు ఇస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకుని చక్కగా



చదువుకోవాలని సూచించారు. పిల్లలతో కలిసిపోయి వారిని చిన్న చిన్న ప్రశ్నలు అడిగి వారిలో ఉత్సాహాన్ని నింపారు. సామాజిక స్పృహతో విద్యార్థులకు కనీస అవసరాలయిన వస్తువులను అందించి వారి కళ్లలో ఆనందాన్ని నింపిన శ్రీ వచ సేవా సంస్థ సభ్యులను స్థానిక సీఐ, ఎస్సై, ఎంపీడీఓ లు అభినందించారు. ఉద్యోగ నిర్వహణలో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన అధికారులకు, పుర ప్రముఖులకు శ్రీ వచ సేవా సంస్థ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఉప్పలంచి చంద్రకాంత్, దాసరి శ్రీకాంత్, మాచర్ల వెంకటస్వామి, సాగర్, రాచర్ల గణేష్, భీమనాదుని సదానందం, కిషోర్, వేణుగోపాల్, సంపత్, పాఠశాల ఉపాధ్యాయినులు, తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడీలను కేంద్రాలను తనిఖీ చేసిన ఐసిడిఎస్ సిడిపిఓ

**జన్నారం, జూలై 23 ,సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం కలమడుగు గ్రామంలోని 1, 2, 3 అంగన్వాడి సెంటర్లను ఐసిడిఎస్ సిడిపిఓ రేష్మ , సూపర్వైజర్ కవిత తో కలిసి మంగళవారం రోజు ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, పాలు, గుడ్లను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేయాలని సూచించారు. అంగన్వాడి కేంద్ర కార్యకర్తలు ఎప్పటికప్పుడు ప్రభుత్వం సరఫరా చేసే పౌష్టికాహారంను పిల్లలకు, బాలింతలకు, గర్భిణీలకు అందజేయాలన్నారు.



### చెట్ల పెంపకం ద్వారా మానవ మనుగడ సాధ్యమవుతుంది

**- 11వ వార్డులో వన మహోత్సవం కార్యక్రమం**

**- మున్సిపల్ వైస్ చైర్మన్. పోడేటి శ్రీనివాస్ గౌడ్**

**లక్షెట్టిపేట,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమంలో నాటిన మొక్కలను సంరక్షించాలని మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని 11వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వర్తిస్తున్న వన మహోత్సవం కార్యక్రమాన్ని అయన లాంఛనంగా ప్రారంభించారు.



ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చెట్ల పెంపకం ద్వారా మానవ మనుగడ సాధ్యమౌతుందన్నారు. ప్రకృతి పరిణామ క్రమం సక్రమంగా ఉండేందుకు చెట్లు దోహదం చేస్తాయన్నారు. అందుకే మన పూర్వికులు చెట్లను దేవతలుగా పూజించారన్నారు. అనంతరం 11వ వార్డులోని మహిళలకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, కో ఆప్షన్స్ సభ్యులు నూనె ప్రవీణ్, వార్డు అధ్యక్షుడు ముత్తె తిరుపతి, మున్సిపల్ సిబ్బంది, ఈఈ కట్ల రాకేష్, వార్డు ఆఫీసర్ శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

### రుణమాఫీ రైతులను ఇబ్బంది పెట్టొద్దు

**- సిరికొండ గ్రామీణ బ్యాంకును సందర్శించిన ఆత్రం సుగుణ**



**సిరికొండ, జులై 23 సూర్య మేజర్ న్యూస్ :**

రుణమాఫీ నేపథ్యంలో బ్యాంకర్లు రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా, మాఫీ అయిన ప్రతీ రైతుకు లబ్ధి చేకూరేలా చూడాలని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణ అన్నారు. సిరికొండ మండలకేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకును మంగళవారం ఆమె సందర్శించారు.రుణ మాఫీ లబ్ధి పొందుతున్న రైతులతోపాటు బ్యాంకు అధికారులతో మాట్లాడారు.ఖరీఫ్ పనులు ముమ్మరంగా కొనసాగుతున్న నేపథ్యంలో రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రుణమాఫీకి సంబంధించిన లావాదేవీలకే బ్యాంకర్లు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. మాఫీ తర్వాత మళ్లీ రుణాలు తీసుకుంటున్నారా..ఎమైన ఇబ్బందులు వున్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా రుణమాఫీ చేసిందని పేర్కొన్నారు.దళారీ వ్యవస్థను ప్రోత్సహించకుండా నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బులను జమా చేయాలని బ్యాంక్ అధికారులకు సూచించారు.రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెందవద్దని,ప్రతి రైతుకు రుణమాఫీ చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. ఆత్రం సుగుణ వెంట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కంచం లక్ష్మన్, మైనారిటీ చైర్మన్ ఎండీ. రంజాన్,షేక్ ఇమామ్,బొడ్డు దత్తు,పవర్ ప్రవీణ్, కత్తెర్ల రాజేశ్వర్, జగన్, రషీద్, యాదవ్ రావు, జంగు, సోయం విక్రమ్,తదితరులు పాల్గొన్నారు.



### నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అంతర్జాతీయ గుర్తింపు



**నిర్మల్ జూలై 23, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మూడు విభాగాల్లో అంతర్జాతీయ గుర్తింపు లభించింది. నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను హైమ్ అంతర్జాతీయ సంస్థ అధికారులు సందర్శించి ఆడిట్ నిర్వహించారు. అన్ని విభాగాలను సందర్శించి సంతృప్తిని వ్యక్తం చేసి ఉత్తమ విద్య ప్రమాణాల నిర్వహణ, ఉత్తమ వనరుల నిర్వహణ,ఉత్తమ పర్యావరణ నిర్వహణలో అంతర్జాతీయ గుర్తింపును అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపల్,భీమారావు తెలిపారు.

### సిజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- టి.మనోహర్ మున్సిపల్ కమిషనర్ ఖానాపూర్**

**ఖానాపూర్ రూరల్ జూలై 23 సూర్య మెజార్ న్యూస్**



ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో మంగళవారం,శుక్రవారం మున్సిపల్, వైద్య సిబ్బందితో ప్రజల్లో నీటి నిల్వ లార్వా పెరుగుదల పట్ల అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.మంగళవారం 12వ వార్డు సుభాష్ నగర్లో వార్డు కౌన్సిలర్ ఫౌజియా షబ్బీర్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ వర్షాకాలంలో రోళ్లలో పూల కుండీల్లో మురికి నీరు నిల్వ ఉంటే లార్వా తయారై విష జ్వరాలు మలేరియా డెంగ్యూ లాంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని, ఇండ్లలో కూలర్లలో, నీటి కుండిలలో ,చెట్ల కుండిలలో,పరిసరాల్లో నీరు నిల్వ ఉంచకుండ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో షబ్బీర్ పాషా వార్డు ఆఫీసర్ సంతోష్ మెప్మా సిబ్బంది నారాయణ లావణ్య ఆశా వర్కర్ పుష్ప అంగన్వాడీ టీచర్ మమత తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బరిలో నాగరాజు వేముల

**ఆదిలాబాదు,జులై23,సూర్య మేజర్ న్యూస్**



రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 5 నుంచి అక్టోబర్ 5 వరకు ఆన్లైన్ ద్వారా నిర్వహించే యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో భాగంగా ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బరిలో జిల్లాకు చెందిన నాగరాజు వేముల నిలుస్తున్నారు. ఈ మేరకు ఆయన గడుపులోగా తన మెజార్టీని సాధించి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నిక అయ్యేందుకు ఆదివారం ఆన్లైన్ ద్వారా నామినేషన్ దాఖలు చేశారు.18- 35 సంవత్సరాల లోపు యువతి యువకులు వారు ఐవైసి యాప్ ద్వారా ఆన్ లైన్ ఓటింగ్లో పాల్గొని తనకు మద్దతు తెలపాలని కోరారు.

### ఇచ్చోడ మండలం మాజీ ఎంపిటిసి మోసిన్
## మరణించడం బాధాకరం ఆత్రం సుగుణ

**ఇచ్చోడ, జులై 23 ,సూర్య మేజర్ న్యూస్:**
ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల మాజీ ఎంపిటిసి మోసిన్



మృతి చెందాడు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణ ఇచ్చోడమండల కేంద్రంలోని వారి నివాసానికి చేరుకుని వాళ్ల కుటుంబ సభ్యులను పరామర్శించి, మోసిన్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబాన్ని పోషిస్తున్న మోసిన్ మరణం బాధాకరమని, మంచి మనసుతో అందరిని పలకరిస్తూ, ఉండే మోసిన్ మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని ఆత్రం సుగుణ అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు మహిమూద్ ఖాన్, మండల అధ్యక్షులు కల్లెం నారాయణరెడ్డి, వాయిస్ ఎంపీపీ జలిజాకు,బోత్ నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ కొత్తూరు లక్ష్మణ్, బోత్ నియోజకవర్గం మైనార్టీ సెల్ చైర్మన్ ముస్తఫా, ఎంపీటీసీ జహింద్, జనరల్ సెక్రెటరీ చోలే ప్రభాకర్, మైనార్టీ మండల అధ్యక్షులు రషీద్, సీనియర్ నాయకులుఅక్క పెల్లి లక్ష్మణ్, సింధే ఏక్ నాథ్, నడికుంట ఆశన్న,, మహబూబ్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

### ఫోటో వీడియో గ్రాఫర్ ల అసోసియేషన్ ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరణ



**కాగజ్ నగర్ టౌన్,జులై 23 ,సూర్య మేజర్ న్యూస్:**
కాగజ్నగర్ పట్టణంలోని ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ ఆధ్వర్యంలో మంగళవారం ఈనెల 26 27 28వ తేదీలలో హైదరాబాద్లోని కేటీఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించే ఫోటోగ్రాఫర్ల ఎక్స్పో ట్రేడ్ షోను విజయవంతం చేయాలని తెలుపుతూ స్థానిక లక్ష్మీ ల్యాబ్ నందు గోడ పత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏడాది అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ లో భాగంగా కొత్త విధానానికి నాంది పలుకుతూ పలు రకాల టెక్నీషియన్లు కెమెరాలు ప్రదర్శనలో పెడతారని ఫోటో వీడియో గ్రాఫర్లకు కావలసిన అన్ని పరికరాలు దొరుకుతాయని ప్రత్యేకంగా వాటి కొరకు వెళ్లవలసిన అవసరం ఉండదనిఒకరకంగా ఫోటోగ్రాఫర్లకు జాతర వంటి మహా కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమానికి అది భారీ సంఖ్యలో పాల్గొని రాష్ట్ర కమిటీ ఇచ్చే సందేశాన్ని తెలుసుకొని ఫోటోగ్రాఫర్ల అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. కాగజ్నగర్ ఫోటో,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**జన్నారం, జూలై 23,సూర్య మేజర్ న్యూస్ :**
ఎలాంటి షరతులు లేకుండా బేషరతుగా రైతులకు రుణమాఫీ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కలిందర్ అలీ ఖాన్



కోరారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు రుణమాఫీ పట్ల రాష్ట్రంలో ఉన్నటువంటి రైతాంగం అయోమయానికి లోనవుతున్నారు. రైతు రుణమాఫీ చేయడంలో ప్రభుత్వము పెడుతున్న కొర్రీలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 70 లక్షల మంది రైతులు ఉండగా దాదాపు 50 నుంచి 60 లక్షల మంది రైతులు రుణం తీసుకొని ఉన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారము ఏ షరతులు లేకుండా ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీని అమలు చేయాలి. రైతు బంధును వెంటనే రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ లో ఉన్న రైతు సమస్యలను ప్రభుత్వము క్షుణ్ణంగా పరిశీలించి అందరికీ అమలయ్యే విధంగా చూడాలని అన్నారు. అలాగే రైతు లకు రైతు బంధు వెంటనే ఇవ్వాలని కోరారు. శ్రామికులు, కార్మికులు, విద్యార్థి మేధావులు, ప్రజలందరూ మార్పును కోరుతూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించడం జరిగింది. కావున అట్టి మార్పు ఆకాంక్షను గౌరవిస్తూ ప్రభుత్వము దానికి తగినట్టుగా స్పందించాలని కోరారు. అలాగే ఆరు గ్యారంటీ లను తక్షణమే అమలు పరచాలని అన్నారు.ఈ సమావేశంలో దేవి పోచన్న, చాడ మహేందర్ రెడ్డి, బియ్యాల రాజేశం, దాసరి తిరుపతి, మామిడి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### ఎస్సీ కమ్యూనిటీ హాల్ ను తాకట్టు పెట్టుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**బెల్లంపల్లి, జూలై 23, సూర్య మేజర్ న్యూస్:**
దళిత సంఘాల ఐక్యవేదిక అడహక్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్సి కమ్యూనిటీ హాల్ తాకట్టుపెట్టుకున్న వారి పైన బెల్లంపల్లి ఏసిపి



రవికుమార్కు ఫిర్యాదు చేయడం జరిగింది. గత కొద్ది రోజుల కిందట ఎస్సీ కమ్యూనిటీ హాల్ తాకట్టు పెట్టుకున్న వారి పైన చట్టరిత్య చర్యలు తీసుకోవాలని వారు ఏసిపిని కోరారు. ఈ కార్యక్రమంలో అడహక్ కమిటీ సభ్యులు మల్లారపు చిన రాజం, కుంభాల రాజేష్,దళిత సంఘాల నాయకులు చిలుక రాజనర్సు, దోలే సురేష్, కలాలి వెంకటేష్, పైడిమల్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### ట్రైబల్ వెల్ఫేర్ ఉపాధ్యాయ బదిలీలను
## పారదర్శకంగా నిర్వహించాలి
### - ఉపాధ్యాయ సంఘాల నాయకులు



**జైనూర్ జులై23 సూర్య మేజర్ న్యూస్**
ట్రైబల్ వెల్ఫేర్ ఉద్యోగుల బదిలీలను పారదర్శకంగా నిర్వహించాలని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిప్యూటీ డైరెక్టర్ రమాదేవికి ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో వినతి పత్రం సమర్పించారు.మెరిట్ ఆధారంగా జాబితాను తయారు చేయాలని,ఉద్యోగులకు జీవో 317 ప్రకారం ప్రభుత్వం కల్పించిన సవరణను,బదిలీలు కాకముందే పూర్తి చేసి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు.అన్ని కాడర్లవారిగా వారీగా ప్రమోషన్స్ ల తో పాటు మెరిట్ లిస్టు సమాచారాన్ని పూర్తి స్థాయిలో ప్రతి ఉపాధ్యాయుడికి అందించాలని కోరారు.అదేవిధంగా తొలిసారిగా అంతర్జాలంలో ట్రైబల్ వెల్ఫేర్ ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని,కొంతమంది ఉపాధ్యాయులకు అవగాహన లేక కొన్ని పొరపాట్లు జరిగిన కూడా సరిదిద్దుకునే అవకాశం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు తొడసం శ్రీనివాస్, తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కనక వెంకటేశ్వర్ రావు,ఉపాధ్యాయ సంఘాల నాయకులు కృష్ణ,జ్ఞానేశ్వర్, వినోద్,సురేష్,విజేందర్,జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

### బిఎంఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**శ్రీరాంపూర్, జులై 23, సూర్య మేజర్ న్యూస్:**
శ్రీరాంపూర్ ఏరియాలోని గనులు డిపార్ట్మెంట్లలో మంగళ వారం బిఎంఎస్ ట్రేడ్ యూనియన్ 70 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్ రెడ్డి,( ఏబికేఎంఎస్) బి ఎంఎస్ నాయకులు చాట్ల అశోక్ అధ్యక్షతన బిఎంఎస్ జెండా ఆవిష్కరణ గావించి ఆనందంగా జర్పుకున్నారు.ఈ సందర్భంగా వారు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ రక్షణ, సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం ఎజెండాగా,రాజకీయ పార్టీలకు అతీతంగా భారతదేశంలోని సంఘటిత,అసంఘటిత కార్మిక రంగంలో 150 కి పైగా వివిధ అనుబంధ సంఘాలతో ఉన్నత ప్రమాణాలతో దేశంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన ట్రేడ్ యూనియన్గా బిఎంఎస్ అవతరించిందన్నారు.జెబిసిసిఐ చర్చలలో 11 వవేజ్ బోర్డులో వేజ్ బోర్డు సభ్యులుగా, బిఎంఎస్ జాతీయ బొగ్గు పరిశ్రమల ఇన్చార్జిగా కొత్త కాపు లక్ష్మారెడ్డి బిఎంఎస్ ప్రతినిధిగా పాల్గొని వెజ్ బోర్డు సత్వర పరిష్కారానికి, 19% శాతం వేతన భత్యాల పెంపుదలకు కృషి చేసి, ఏరియర్స్ బకాయిలను ఒకేసారి చెల్లించేలా చేసి సింగరేణి,కోల్ ఇండియా బొగ్గు గనుల కార్మికులకు లాభం చేకూర్చారని అన్నారు.బిఎంఎస్ నాయకత్వం సమిష్టి నిర్ణయాలతో రాజకీయాలకతీతంగా కార్యాచరణ చేపడుతూ దేశ, సంస్థ, కార్మికులకు అండగా ఉంటుందని, ప్రభుత్వంలో ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉన్న కార్మికుల శ్రేయస్సు పరమావధిగా కార్మికుల పక్షాన నిలబడుతూ కార్మికుల కోసం నిలిచే ఏకైక సంస్థ బిఎంఎస్ అని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కేంద్ర కార్యదర్శులు,రాగం రాజేందర్, జిడి ప్రభాకర్ ,బ్రాంచ్ కార్యదర్శి కట్ట ఈశ్వర చారి,ట్రెజరర్ గూడ శ్రీకాంత్,జాయింట్ సెక్రెటరీలు పురుషోత్తమ చారి,బూంపల్లి రమేష్, మేకల స్వామి ,ఆర్గనైజింగ్ సెక్రెటరీ బోయిన మల్లయ్య ,పిట్ సెక్రటరీలు గోనె రామకృష్ణ, మోతే ఓదెలు, రాజేష్, కాంట్రాక్టు కార్మిక నాయకులు మొగిలి తదితరులు పాల్గొన్నారు.



### ప్రజల రక్షణ కోసం అన్ని వేళలా అందుబాటులో ఉంటాం - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**కాగజ్ నగర్, జూలై 23, సూర్య మేజర్ న్యూస్:**
వర్షాకాలంలో ప్రజల రక్షణ కొరకు అన్ని వేళల అందుబాటులో ఉంటామని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. మంగళవారం కాగజ్ నగర్ పట్టణంలోని నౌగాంబస్తిలో గత 4 రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లను కాగజ్నగర్ రాజస్వ మండల అధికారి కాసబోయిన సురేష్,మున్సిపల్ కమిషనర్ అంజయ్యలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమం కోసం అధికార యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని, ప్రస్తుతం జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజల రక్షణ కోసం అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందని,లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.వర్షాల కారణంగా దెబ్బతిన్న ఇండ్ల పూర్తి వివరాలతో నివేదిక అందించాలని,బాధితులకు సహాయం అందించేందుకు



చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి గదులు, పాఠశాల ఆవరణ,పరిసరాలనుపరిశీలించారు.వర్షాకాలం కావడంతో విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.

జిల్లాలో ప్రజల ఆరోగ్య రక్షణ కొరకు

## ప్రత్యేక చర్యలు - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 23 జూలై సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో ప్రజల ఆరోగ్య రక్షణ కొరకు పారిశుద్ధ్యం, అంటువ్యాధుల నియంత్రణపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని





సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లాలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, ఎ.పి.ఓ.లు,ఎ.పి.ఎం.లకు అఘా కాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో ఎన్. ఐ. ఆర్. డి. పి. ఆర్. అసోసియేట్ ప్రొఫెసర్ రమేష్, డైరెక్టర్ ఆఫ్ సస్టైనబుల్ ఎన్విరాన్మెంట్ ప్రమోద్ దత్రాసే లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని, వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా నియంత్రణ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ స్థాయి నుండి అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించడం జరుగుతుందని, వీటిలో ఉపయోగపడే వాటిని వేరుచేసి కంపోస్ట్ షెడ్ల ద్వారా సేంద్రియ ఎరువు తయారు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కంపోస్టు ఎరువు ఉపయోగంపై సంబంధిత అధికారులకు శిక్షణ అందించడం జరిగిందని, తద్వారా జిల్లాలో మొక్కల సంరక్షణతో పాటు ఆదాయం సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చెత్త సేకరణపై సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని, పారిశుద్ధ్య నిర్వహణపై మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు చేసి ఉపయోగించే దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజలకు ఎలాంటి అంటు వ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచుతూ వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. మురుగునీరు, వర్షపు నీరు నిలువ ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగించేలా అధికారులు దృష్టి సారించాలని, దోమల వృద్ధిని అరికట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఎం . పి. టి. సి. ముక్త, సుభాష్, నజీర్, ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత దేశీదారు పట్టివేత

**కాగజ్ నగర్, జూలై 23, సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్ నగర్ రైల్వే స్టేషన్లో అహిల్య నగరి ఎక్స్ ప్రెస్ రైలులో మంగళవారం సోదాలు నిర్వహించి మహారాష్ట్రకి చెందిన 175 దేశీదారు (90 ఎంఎల్) బాటిల్లను స్వాధిన పరుచుకున్నట్టు కాగజ్ నగర్ ఆబ్కారీ సీఐ రవి తెలిపారు. ఈ సోదాలలో జిఆర్ పి, ఆర్పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారని తెలిపారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని

## ప్రైవేటు సంస్థలకు ఇవ్వవద్దు




**మంచిర్యాల టౌన్,జులై 23,సూర్య మేజర్ న్యూస్:**

రంగారెడ్డి జిల్లాలోని ఏడు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలకు అప్పగించిందని,దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని,మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు ఇచ్చే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి,కార్యదర్శి ఎండి రఫియా డిమాండ్ చేశారు.ఈ మేరకు మంగళవారం జిల్లా సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి,అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ,మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చే గౌరవ వేతనం,విద్యార్థులకు ఇచ్చే మెనూ చార్జీలు పెండింగ్లో ఉన్నాయన్నారు.నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో,అప్పులు చేసి,ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి, విద్యార్థులకు వంట చేసి పెడుతున్నామన్నారు.దీనికి తోడు విద్యార్థులకు రాగి జావా పోయాలని తెలపడంతో మధ్యాహ్న భోజన కార్మికులు అప్పుల పాలవుతున్నారని,తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచడం లేదని,కార్మికుల జీతాలు పెరగడం లేదని దీంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు.గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని లేదా అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేస్తున్న విధంగా గుడ్లను సరఫరా చేయాలన్నారు.రాగి జావ ఖర్చులకు డబ్బులు ఇవ్వాలని,కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.మధ్యాహ్న భోజన కార్మికుల ఎదుర్కొన్న సమస్యలు పరిష్కరించాలని,లేని పక్షంలో ఆందోళన ఉదృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్,సహాయ కార్యదర్శి దూలం శ్రీనివాస్,నాయకులు గట్టు మహేందర్, సమ్మయ్య,సరిత,మధునమ్మ,లక్ష్మీ,కళావతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ పాఠశాలలో

## ఘనంగా వన మహోత్సవం

**భైంసా,జులై 23,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని తెలంగాణ మైనారిటీ బాలుర పాఠశాలలో మంగళవారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జబ్బర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విధిగా మొక్కలను నాటిని సంరక్షించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జంతు శాస్త్ర అధ్యాపకులు గంధం సాయినాథ్,ఉపాధ్యాయులు రమణయ్య,నర్సింగ్ ఆఫీసర్ చాతరాజు దీప్తి,తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త గా ఉండాలి

-మంచిర్యాల పోలీస్ ఇన్స్పెక్టర్ బన్సీలాల్

**మంచిర్యాల టౌన్, జులై 23,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో హైటెక్ సైబర్ మోసం ఘటన పై మంచిర్యాల పోలీస్ ఇన్స్పెక్టర్ బన్సీలాల్ వివరాలు తెలుపుతూ, ప్రజలకు పలు సూచనలు చేసారు.వివరాల లోకి



వెళితే హైటెక్ సిటీ కాలనీకు చెందిన ఎల్ఐసి ఏజెంట్ వనం రఘు అనే వ్యక్తికి 10రోజుల క్రితం ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ నుండి ఒక లింక్ మొబైల్ ఫోన్ కి రావడంతో తను అ లింక్కును ఓపెన్ చేయగా ఒక వోటిపి వచ్చినది,వెంటనే సైబర్ నేరగాడు రఘుకు కాల్ చేసి తాము ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ నుండి కాల్ చేస్తున్నామని అతని ఎలక్ట్రిసిటీ బిల్ వెరిఫై చేస్తున్నాము అట్టి ఓటీపీను మెసేజ్ వచ్చిన నెంబర్కు మెసేజ్ చేయమని చెప్పగా,వెంటనే రఘు అట్టి ఓటీపిని సైబర్ నేరగాడి నెంబర్కు మెసేజ్ చేసాడని,ఆ తరువాత రఘు అకౌంట్ నుండి 5,23,000/- రూపాయలు సైబర్ నేరగాడి అకౌంట్కు ట్రాన్స్ఫర్ అయ్యాయని,రఘు తనకు జరిగిన సైబర్ మోసం సంబంధించి మంచిర్యాల పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా, సైబర్ మోసం పై కేసు నమోదు చేసినట్టు,సైబర్ నేరగాళ్ళు రోజురోజుకి కొత్త తరహాలో జనాలను మోసం చేస్తూ టెక్నాలజీ ని ఉపయోగిస్తూ సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు.కావున ప్రజలు అపరచిత వ్యక్తులు పంపే మెసేజ్లకు రెస్పాన్స్ ఇవ్వడం గాని, వారు పంపే లింక్లను ఓపెన్ చేయడం గాని చేయరాదు అని,బ్యాంకు వారు గాని ఇతర డిపార్ట్మెంట్ వారు గాని ఎవ్వరు మెసేజ్ రూపంలో ప్రజలు ఎవ్వరిని సంప్రదించరు అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలి.ఈ రోజుల్లో సైబర్ నేరగాళ్ళు ప్రజల అమాయకత్వంను ఆసరాగా చేసుకొని కొత్త తరహా సైబర్ నేరాలకు పాల్పడుతూ ప్రజల అకౌంట్ ల నుండి డబ్బును కాజేస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. కాబట్టి ప్రజలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి తమ విలువైన డబ్బును పోగొట్టుకోవద్దని బన్సీలాల్ సూచించారు.

## మహాలక్ష్మి పథకం రాని వారికి ఎలా

**బోథ్, జులై 23,సూర్య మేజర్ న్యూస్**



మహ లక్ష్మి స్కిమ్ కి సంబంధించి లబ్ది పొందని వారికీ అవగాహనా కల్పించిన మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్.ఎల్ పి జి గ్యాస్ సబ్సిడీ అనేది రేషన్ కార్డు ఉండి, ఎల్ పి జి కనెక్షన్ ఆక్టివ్లో ఉండి, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారు. ప్రతి ఒక్కరు అర్హులు కావున,మహ లక్ష్మి పథకం ద్వారా స్కిమ్ కి సంబంధించి లబ్ది పొందలేని వారు ఎవరైనా ఉంటే వారిని ముందుగా వారి గ్యాసు ఏజెన్సీలో బ్యాంక్ అకౌంట్ లింక్ అయిందో లేదు సరిచేసుకోగలరని తెలపగలరు (గ్యాసు సబ్సిడీ కోసం) లింక్లో ఎటువంటి లోపాలు లేని యెడల,ప్రతి మండల పరిధిలో గ్రామాల వారికి మండల్ ఎంపీడీఓ కార్యాలయం లో,పాలనా సేవ కేంద్రములలో మీ యొక్క గ్యాస్ వివరాలను సరి చూసుకోమని తెలిపారు.

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ఇచ్చోడ, జులై 23 సూర్య మేజర్ న్యూస్**

ఇచ్చోడ మండలంలోని గాంధీనగర్ గ్రామానికి లో మంగళవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం కరుణ మాట్లాడుతూ వర్షాకాలం సిజన్ ప్రారం భమైనందున చుట్టు పరిసరా ప్రాంతాలను పరిశుద్ధంగా ఉంచుకోవాలి నీటి తొట్టెలలో నిలువ ఉండకుండా చూసుకోవాలి. వర్షాకాలంలో త్రాగునీరుని వేడి చేసుకుని తీసుకోవాలి అలాగే కాకుండా ఆహారపార్థాలు వేడి వేడిగా ఉన్నప్పుడే భుజించాలని కరుణ తెలిపారు. చుట్టూ పరిసరాలను శు



భ్రంగా ఉంచుకోవాలి చెత్తాచెదారం గాని ఆ నీళ్ళు నిల్వ ఉండే ప్రదేశాలను శు భ్రంగా ఉండేలా పిచికారీలు చేయాలి అని అన్నారు.

# ఉపాధి హామీ లో భారీ అవినీతి

## - సామాజిక తనిఖీల్లో వెల్లడి

**ఆసిఫాబాద్ ప్రతినిది 23 జూలై సూర్య మేజర్ న్యూస్**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో మంగళవారం మండల అభివృద్ధి అధికారి కార్యాలయం ఆవరణలో ఉపాధి హామీ పథకం పై ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఆసిఫాబాద్ మండలంలోని 27 గ్రామ పంచాయతీల పరిధిలో, గత ఆర్థిక సంవత్సరం 01-04-2023నుండి31-04-2024 వరకు మండలంలో రూపాయలు 6 కోట్ల 41,87,691 రూపాయల పనులు చేపట్టారు. ఈ పనులపై సామాజిక తనిఖీ బృందాలు, 11వ తేదీ నుండి 22వ తేదీ వరకు నిర్వహించారు. ఉపాధి హామీ పథకం అమలులో భారీ అవినీతి చోటు చేసుకున్నట్లు సామాజిక తనిఖీ బృందాలు గుర్తించాయి. 27 గ్రామ పంచాయతీల పరిధిలో 530 పనులు చేపడితే అందులో ప్రతి అంశంలో అవినీతి చోటు చేసుకున్నదని, 54 అంశాల వారీగా ఆయాగ్రామపరిధిలోచేపట్టినపనులు,గుర్తించిన లోసుగులు,అవినీతిని సామాజిక తనిఖీ బృంద సభ్యులు ప్రజావేదికలో చదివి వినిపించారు. ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో చేపట్టిన పనులలో అవినీతి,అవకతవకలు బహిర్గతమైనాయి.సామాజిక తనిఖీ బృందాలు, ఉపాధి హామీ కూలీలకు చెల్లించే కూలి డబ్బులలో సైతం అవకతవకలు జరుగుతున్నాయని,బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ల వలన సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని తెలిపారు. ఉపాధి హామీ కూలీలకు చెల్లించే కూలీ డబ్బులలో, చిన్న చిన్న పద్దులను బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు తీసుకుంటున్నారని తెలిపారు. అదేవిధంగా ఉపాధి హామీ కూలీలకు చెల్లింపులలో మాస్టర్ వైస్ చెల్లింపులు కాకుండా, గంప గుత్తగా చెల్లిస్తున్నారని, అందరికీ సమానంగా కూలీ డబ్బులు ఇస్తున్నారని, దీనివలన ఎక్కువ పని చేసిన వారు నష్టపోతున్నారని తక్కువ పని చేసిన వారు ఎక్కువ లబ్ధి పొందుతున్నారని తెలిపారు. అదేవిధంగా చేసిన పనులలో కొలతలలో భారీ తేడాలు ఉన్నాయని గుర్తించారు. గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామసభల తీర్మానాలకు వారు చేసిన పనులకు పొంతన కుదరడం లేదని తెలిపారు. గ్రామ స్వరోధార నిర్ణయించిన పనులు చేయాలని నియమ నిబంధనలు ఉంటే తీర్మానాలకు సంబంధించిన పనులు, మోకా మీద ఉండడం లేదని తెలిపారు. చేసిన పనులకు తీర్మానాలకు పొంతన కుదరడం లేదని తెలిపారు. వ్యవసాయ భూములకు రహదారుల నిర్మాణంలో సైతం అవకతవకలు జరిగినట్లు గుర్తించారు. గ్రామాలలో రైతులకు నిర్మించి ఇచ్చే పశువుల పాకల నిర్మాణాలు అంచనాల ప్రకారం నిర్మాణం జరగలేదని తెలిపారు. ఆయా గ్రామాల్లో నిర్మించిన ఊట కుంటలు పార్కులేషన్ ట్యాంకుల నిర్మాణాలు చేపట్టకుండానే చెల్లింపులు చేశారని తెలిపారు. ఉపాధి హామీ లో మొక్కల పెంపకం కు ఎంతో ప్రాధాన్యత ఉండగా, నాటిన మొక్కలలో కేవలం 38% మాత్రమే ఉన్నాయని, రికార్డులలో మాత్రం 98 శాతం ఉన్నట్లు రికార్డులు రాశారని తెలిపారు. వాస్తవానికి మొక్కలు ఎండిపోయిన తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని రికార్డులలో చాలా తప్పులు ఉన్నాయన్నారు. ఎండిపోయిన మొక్కలను తొలగించి మళ్లీ మొక్కలను నాటాలని నిబంధనలో ఉన్న నిర్లక్ష్యంగా పనిచేస్తున్నారని సామాజిక తనకి బృందాల వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 54 అంశాలలో ఏ ఒక్క అంశంలో కూడా ఉపాధి హామీ సిబ్బంది, అధికారులు నీయమ నిబంధనలు పాటించడం లేదని తెలిపారు. కోట్ల రూపాయల అవినీతి జరిగినట్లు తెలుస్తోంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం సిబ్బంది నిర్లక్ష్యం విరసి ఈ పథకంలో ప్రతి ఒక్కరూ అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు సామాజిక తనిఖీలలో బహిర్గతమైంది. ప్రజా వేదికలో అవినీతి అక్రమాలపై, సామాజిక తనిఖీ బృందాల వారు చదివి వినిపిస్తుంటే, కుంటి సాకులు చెబుతూ తప్పించుకోవాలని చూస్తున్నారు.భారీ ఎత్తున జరిగిన ఈ అవినీతిపై విజిలెన్స్ ఎంక్వయిరీలు చేస్తే మరిన్ని అవినీతి అక్రమాలు బహిర్గతమయ్యే అవకాశమున్నది. 11 సంవత్సరాలుగా సామాజిక తనిఖీలలో బయటపడుతున్న, సిబ్బందిపై ఎటువంటి చర్యలు లేకపోవడంతో ప్రతి సంవత్సరం యధావిధిగా ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ ప్రజా వేదిక సమావేశంలో డి ఆర్ డి ఏ అధికారి సురేందర్,ఏ.వి. ఓ. కృష్ణమూర్తి, అంబుడ్స్ పర్సన్ సాయిశ్రీ, సోషల్ ఆడిట్ ఏపీసి కే శ్రీధర్, ఎస్ఆర్ పి డి మహేష్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



# సి.ఎం.ఆర్. ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్



**మంచిర్యాల,జులై 23, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని రైస్ మిల్లులకు సామర్థ్యానికి అనుగుణంగా కేటాయించిన మిల్లింగ్, సి.ఎం.ఆర్. లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని, నిర్లక్ష్యం వహించిన రైస్ మిల్లులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని గల జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్లో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఉమారాణి, జిల్లా మేనేజర్ గోపాల్తో కలిసి జిల్లాలో సి.ఎం.ఆర్. బకాయి ఉన్న రా రైస్ మిల్లుల యజమానులతో మిల్లింగ్, సి.ఎం. ఆర్. లక్ష్యాల సాధనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 35 రా రైస్ మిల్లులు,19 బాయిల్డ్ రైస్ మిల్లులు ఉన్నాయని,మిల్లుల సామర్థ్యానికి అనుగుణంగా ధాన్యం కేటాయించడం జరిగిందని తెలిపారు. 2023-24 సంవత్సరం యాసంగి, వానాకాలం సంబంధించి మిల్లులకు కేటాయించిన ధాన్యం సి.ఎం.ఆర్. త్వరగా పూర్తి చేయాలని,2022-23 సంవత్సరానికి సంబంధించి సి.ఎం.ఆర్. బకాయి ఉన్న వారు పెనాల్టీతో సహా పూర్తి చేయాలని తెలిపారు. ఆగస్టు 31వ తేదీ లోగా ఆయా మిల్లులకు కేటాయించిన మేరకు లక్ష్యాలను పూర్తి చేయాలని, లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయని రైస్ మిల్లులను బ్లాక్ లిస్టులో చేర్చడం జరుగుతుందని, నిర్లక్ష్యం వహించిన రైస్ మిల్లులపై నిబంధనల ప్రకారం తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో జిల్లాలోని జైపూర్ మండలం ఇందారంలోని శివసాయి మల్లిఖార్జున్, చెన్నూర్ మండల కేంద్రంలోని శివమణి రైస్ మిల్లులపై కేసు నమోదు చేసి మూసి వేయడం జరిగిందని తెలిపారు. నిర్ణీత గడువులోగా లక్ష్యాలను పూర్తి చేయని రైస్ మిల్లులపై దశల వారిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో గ్రఫి వర్క్ షాప్ ను విజయవంతం చేయండి

**మందమర్రి టౌన్, జులై 23, సూర్య మేజర్ న్యూస్.**

ఈ నెల 26 నుంచి 28 వరకు హైదారాబాద్ లో జరగనున్న ఫోటోగ్రాఫర్ల పండుగ ఫోటో ట్రేడ్ ఎక్స్పో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మందమర్రి పట్టణ అధ్యక్షుడు పసుల వెంకటస్వామి కోరారు. మంగళవారం మండల ఎంపిడిఓ కార్యాలయంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లు అందరు కలిసి హైదరాబాదులో జరిగే ఫోటో ఎగ్జిబిషన్ సంబంధించిన ఫోటో ఎక్స్పో గోడ ప్రతులను ముఖ్య అతిథి మండల ఎంపిడిఓ నూటెంకి రాజేశ్వర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ హైదరాబాద్ ఎల్బీనగర్ లోని కెబిఆర్ కన్వెన్షన్ హాల్ లో జూలై 26 నుండి 28 వ తారీకు వరకు మూడు రోజులపాటు తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం,ఫోటో టెక్ ఆద్వర్యంలో సంయుక్తంగా ఫోటో ట్రేడ్ ఎక్స్పో నిర్వహిస్తున్నామని, కార్యక్రమానికి మండల, గ్రామీణ వీడియో గ్రాఫర్లు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్,కోశాధికారి బద్రి సతీష్,వర్కింగ్ ప్రెసిడెంట్ వలస మణిరాజ్, ఉపాధ్యక్షుడు ఆర్ సుజిత్, కార్యదర్శి పసుల రవి, ప్రచార కార్యదర్శులు కందుకూరి శ్రీకాంత్, రామసాని సురేందర్, కేశవేణి హరికృష్ణ, కార్యనిర్వహణ కార్యదర్శి జూపాక సది, సభ్యులు సిహెచ్ రవి,బి అంజి,డి రమణ,కే రాము,సాయి,ఆర్ జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.



### ప్రజల సౌకర్యార్థం

# హెల్ప్ డెస్క్ ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,జులై 23, సూర్య మేజర్ న్యూస్ :**



ధరణి పోర్టల్లో దరఖాస్తుల సమర్పణలో దరఖాస్తుదారులకు అవగాహన కల్పించేందుకు ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో ధరణి హెల్ప్ డెస్క్ ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ భూ సంబంధిత సమస్యలపై అభ్యర్థులు ధరణి పోర్టల్ లో చేసుకుంటున్న దరఖాస్తులు సరిగా నింపకపోవడంతో తిరస్కరించబడుతున్నాయని, దరఖాస్తు సమర్పించే సమయంలో జతపరచవలసిన డాక్యుమెంట్లు, దరఖాస్తు నింపే విధానాన్ని ఈ ప్రత్యేక కౌంటర్ల ద్వారా వివరించడం జరుగుతుందని తెలిపారు. ధరణి పోర్టల్లో దరఖాస్తుల సమర్పణ, దరఖాస్తుకు సంబంధించి పాత దస్తావేజులు,పట్టాదారు చనిపోయినట్లయితే మరణ ధ్రువీకరణ పత్రం, కుటుంబ సభ్యుల ధృవపత్రం జతపరచడంపై ఏమైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రతి హెల్ప్ డెస్క్ ప్రత్యేక కౌంటర్కు శిక్షణ పొందిన జూనియర్ అసిస్టెంట్ ను కేటాయించడం జరుగుతుందని, తద్వారా దరఖాస్తుదారులకు దరఖాస్తు విధానంపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.

### ప్రసూతి ఆసుపత్రిలో మహిళలకు

# మెరుగైన వైద్య చికిత్సలు అందించాలి

## - జిల్లా ప్రసూతి పిల్లల ఆసుపత్రి ఆకస్మికంగా తనిఖీ

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జూలై 23, సూర్య మేజర్ న్యూస్**

ప్రసూతి ఆసుపత్రిలో మహిళలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వైద్యాధికారులను ఆదేశించారు.మంగళవారం పట్టణంలోని జిల్లా ప్రసూతి పిల్లల ఆసుపత్రిని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి గర్భిణీలు, బాలింతలకు, చిన్నారులకు అందిస్తున్న వైద్య సేవలను వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గర్భిణీలు బాలింతలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని ఆదేశించారు. మాతా, శిశు సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. శస్త్ర చికిత్సలను తగ్గించి, సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు బాలింతలు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బోధన ఆసుపత్రి పర్యవేక్షకులు డా. సునీల్ కుమార్, ప్రసూతి ఆసుపత్రి హెచ్ ఓ డి డా. సరోజ, వైద్యులు ప్రదీప్, వాసు, విన్ని, నర్సింగ్ పర్యవేక్షకురాలు ధనలక్ష్మి, కార్యాలయ పర్యవేక్షకుడు నవీన్, నర్సింగ్, తహసీల్దార్ రాజు, అధికారులు రాంబాయియమ్మ, జన, తదితరులు పాల్గొన్నారు.






సూర్య



## వర్క్ షాప్ కార్మికుల గోసలను తీర్చండి

### - ఐఎన్టియుసి నాయకులు

**మందమర్రి టౌన్, జులై 23, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియా సింగరేణి వర్క్ షాప్ లో కార్మికులు పడుతున్న గోసలను వెంటనే పరిష్కరించాలని ఐఎన్టియుసి కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్ లు డిమాండ్ చేశారు. బాయి బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఐఎన్టియుసి నాయకులు ఏరియా వర్క్ షాప్ ను సందర్శించి, కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ వర్క్ షాప్ కార్మికులు విధుల్లో భాగంగా గనులు, కార్మికుల కాలనీలకు మరమ్మతుల నిమిత్తం వెళ్లేందుకు కూడ సరైన వాహనాలు లేవని, మరణించిన వారిని తరలించే అంబులెన్స్ లో కార్మికులను పని స్థలాలకు పంపించడం సరికాదన్నారు. ఏరియా వర్క్ షాప్ లో ఇన్ని సమస్యలు ఉన్న వర్క్ షాప్ లో డివైజిఎం చూసి చూడనట్టు వ్యవహరించడం, పై అధికారులు కూడ సమస్యలను పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. ఇంత జరుగుతున్నా ఏరియాలో గెలిచిన ఏఐటియుసి సంఘం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ, అధికారులతో కుమ్మక్కై, కార్మికులను మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. వర్క్ షాప్ లో కార్మికులకు కనీసం టాయిలెట్లు కూడ సరిగా లేకపోవడంతో షుగర్ వ్యాధిగ్రస్తులు, గని ప్రమాద కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కనీస సౌకర్యాలు కల్పించడంలో వర్క్ షాప్ డివైజిఎం, ఏజిఎం లు విఫలమయ్యారని ఆరోపించారు. ఆటో గ్యారేజ్ సెక్షన్లో సిమెంట్ ఫ్లోరింగ్ లేక వర్షపు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోతుందని, సరిగ్గా క్లీనింగ్ లేక అన్ని సెక్షన్లు అన్ని చెత్త చెదరంతో నిండిపోయాయని ఆరోపించారు. ఇట్టి సమస్యలపై వర్క్ షాప్ డివైజిఎం తో ఐఎన్టీయూసీ నాయకులు చర్చించగా, వెంటనే క్లీనింగ్ పనులు చేయించడం జరిగిందని, మిగిలిన సమస్యలు పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి అతిత్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి మిట్ట సూర్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లూరి లక్ష్మణ్, యూనియన్ నాయకులు దొరిశెట్టి చంద్రశేఖర్, మండ భాస్కర్, కారుకూరి తిరుపతి, కుప్పు స్వామి, తోట నర్సన్న, ఇక్రముద్దీన్, నక్క బాబు, ఆకుల శ్రీనివాస్, వేముల సత్తన్న, ఈద పోషం, పర్లపల్లి రమేష్, తాళ్ల రమేష్, పూరెళ్ల నరేందర్, రాజేందర్, బాలకృష్ణ, మూల ప్రభాకర్, భగవాన్ సింగ్, బానేష్, కృష్ణ స్వామి, శంకర్, సిహెచ్ శ్రీనివాస్, ఇమాముద్దీన్, కొమురయ్య, రాజకుమార్, ఏరియా స్టోర్స్ ఫిట్ కార్యదర్శి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవు - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జూలై 23, సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ స్థలాలను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు కోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరెట్ లోని తన ఛాంబర్ లో చెరువుల పరిరక్షణ జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని సంబంధిత శాఖల అధికారులతో ఆమె నిర్వహించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ స్థలాలు, చెరువు శిఖం భూములను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాఖల వారిగా ప్రభుత్వ స్థలాల హద్దులను గుర్తించి కంచెలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని ప్రతి చెరువును మ్యాపింగ్ తయారు చేయాలనీ సూచించారు. అనంతరం శాఖల వారీగా ప్రభుత్వ స్థలాలు, వాటి రక్షణకు తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్న కళ్యాణి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, నీరిపారుదల శాఖ ఈ ఈ లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రాజు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



### 18 నుండి 59 సంవత్సరాల రైతులు

## రైతు బీమా నమోదు చేసుకోవాలి

### - జిల్లా వ్యవసాయ అధికారిని జి కల్పన

**మందమర్రి టౌన్, జులై 23, సూర్య మేజర్ న్యూస్.**

18 నుండి 59 సంవత్సరాల వయస్సు గల ప్రతి రైతు అవసరమైన పత్రాలను సమర్పించి రైతు బీమా లో పేరు నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారిని జి కల్పన సూచించారు. మంగళవారం మందమర్రి మండలంలోని సండ్రోన్ పల్లి గ్రామంలో గల రైతు వేదికను సందర్శించి, రైతు రుణమాఫీ, రైతు బీమా దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ రైతు సమూహ జీవిత భీమా పథకం రైతు కుటుంబ సభ్యులకు ఆర్థిక భద్రత నిస్తుందని తెలిపారు. అలాగే పంట నష్టం జరిగితే, రైతు బీమా మొత్తానికి సమానంగా నేరుగా రైతు బ్యాంకు ఖాతాలో పరిహారం వేయబడుతుందని, అర్హత ఉన్న రైతులందరూ రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రైతు వేదికకు విచ్చేసిన రైతు రుణమాఫీ పై అనుమానం ఉన్న రైతులకు నుండి దరఖాస్తులను స్వీకరించి, వాటిని పరిశీలించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. రైతు బీమా దరఖాస్తులను అన్నిటిని త్వరితగతిన వెబ్సైట్లో నమోదు చేయాలని, ప్రతి ఒక్క రైతు దరఖాస్తులను వెనువెంటనే రైతు బీమా వెబ్సైట్లో నమోదు చేయాల్సిందిగా మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతికి సూచించారు.

### పర్యావరణ అనుమతులు,

## చట్టాలపై అవగాహన సదస్సు

**మందమర్రి టౌన్, జులై 23, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియా జిఎం కార్యాలయంలో మంగళవారం ఏరియా జిఎం ఏ మనోహర్ అధ్యక్షతన గనులకు సంబంధించిన పర్యావరణ అనుమతులు, చట్టాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేట్ ఎన్విరాన్మెంట్ జిఎం జివిఎల్ గణపతి హాజరై మందమర్రి, బెల్లంపల్లి ఏరియాలో అధికారులకు గనులకు సంబంధించిన పర్యావరణ అనుమతులు, అందుకు సంబంధించిన చట్టాల గురించి వారికి క్లుప్తంగా వివరించారు. అనంతరం ఈ నెలాఖరున పదవి విరమణ పొందబోతున్న కార్పొరేట్ ఎన్విరాన్మెంట్ జిఎం జివిఎల్ గణపతి ని ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్, బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ రవిప్రసాద్, సింగరేణి ఉన్నత అధికారులు ఘనంగా శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి గణపతి సింగరేణికి చేసిన సేవలను కొనియాడారు. పదవీ విరమణ అనంతరం ఆయన ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఇతర ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అమలుకు ఇబ్బందులు, ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టినా, అలాంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**జూలై 23, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని గ్రామ పంచాయితీలు ఎటువంటి అధికారిక ఉత్తర్వులు, ప్రభుత్వ అనుమతులు లేకుండానే విలేజ్ డెవలప్మెంట్ కమిటీలు ఏర్పాటు చేసుకొని ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తూ ప్రభుత్వ కార్యక్రమాలు అమలు కాకుండా వివిధ సంక్షేమ పథకాలు ప్రజలకు అందుబాటులో లేకుండా రాజ్యాంగ విరుద్ధంగా , అప్రజాస్వామికంగా కార్య కలాపాలు నిర్వహిస్తున్నట్టు జిల్లా యంత్రాంగం దృష్టికి రావడం జరిగిందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు.




గ్రామ స్థాయిలో ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరుటలో ఎలాంటి ఇబ్బందులకు గురిచేసినా, ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టినా, అలాంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన మంగళవారం ప్రకటనలో హెచ్చరించారు.

## ఐఏఎస్ స్మిత సభర్వాల్ దివ్యాంగులకు క్షమాపణ చెప్పాలి

**పెంబి,జులై 23,సూర్య మేజర్ న్యూస్:**



ఐఏఎస్ అధికారి స్మిత సభర్వాల్ ఇటీవల దివ్యాంగులను అవమాన పరిచేల, మానసిక క్షోభకు గురి చేసేలా చేసిన వాక్యాలను వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని బీజేపీ జిల్లా నేత, దివ్యాంగుడు చైతన్య డిమాండ్ చేసారు. స్మిత సభర్వాల్ సమాజంలో ఉన్నతమైన వృత్తి చేస్తూ దివ్యాంగులపై అగౌరవపరిచేలా చేసిన వాక్యాలు చాలా బాధాకరం అని విచారం వ్యక్తం చేసారు. వెంటనే దివ్యాంగులను క్షమాపణలు కొరకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

### కార్మికులకు ఇంద్ర ధనస్సు ను చూపిస్తున్న

## యాజమాన్యం..ఏఐటీయూసీ నాయకులు

**మందమర్రి టౌన్, జులై 23, సూర్య మేజర్ న్యూస్.**

రంగు రంగుల కార్డుతో కార్మికులకు ఇంద్ర ధనస్సు ను చూపిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని, అట్టి విధానాన్ని యాజమాన్యం వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం కేకే ఓసిపి ని సందర్శించి కార్మిక సమస్యలను అడిగి తెలుసుకున్న అనంతరం పలు సమస్యలపై ఓసిపి ప్రాజెక్ట్ అధికారి ఎల్ రమేష్ తో చర్చించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అలసత్వంతో ఏఐటీయూసీకి గుర్తింపు పత్రం ఇవ్వడం లేదని, దీంతో నిర్ణయాత్మక సమావేశాలు నిర్వహించక పోవడంతో కార్మిక సమస్యలు అపరిష్కృతంగా ఉంటున్నాయని తెలిపారు. సింగరేణికి వచ్చిన లాభాలను ప్రకటించి, 35శాతం లాభాల వాటా కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులు నివసించే క్వార్టర్లు శిథిలావస్థకు చేరుకున్నాయని, నూతన క్వార్టర్ ల నిర్మాణం చేపట్టాలని కోరారు. గుర్తింపు పత్రం ఇవ్వకపోయినా కార్మిక సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు నిరంతరం ఏఐటియుసి పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, నాయకులు వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, ఓసిపి పిట్ కార్యదర్శి మద్రి కుమారస్వామి, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి రాజేష్ యాదవ్, నాయకులు కోటయ్య, గుమాసా తిరుపతి, గోపతి సత్యనారాయణ, నాగరాజు, తోట శ్రీనివాస్, ఈర్వ రాజేశం, సోప్పరి మల్లేష్, సారయ్య, దివాకర్, ఎస్ రవి, కే సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాడి స్వాతంత్ర రెడ్డి జ్ఞాపకార్థం సాయి భోజన్

### - గర్భిణులకు, బాలింతలకు, డయాలసిస్ పేషెంట్లకు అన్నదానం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కార్యక్రమం బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ

బెల్లంపల్లి టౌన్ జూలై 23 సూర్య మేజర్ న్యూస్

ప్రముఖ పాల వ్యాపారవేత్త, బెల్లంపల్లి కరీంనగర్ డెయిరీ సి అండ్ ఎఫ్ మరియు భూద కలాన్ షిరిడి సాయిబాబా ఆలయ విగ్రహ దాత, సేవా తత్పరుడు, తమ ట్రస్టు నిత్య దాత సాడి స్వాతంత్ర రెడ్డి చిన్న కర్మ సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్టు వ్యవస్థాపకుల ఆర్థిక సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

